# భారత్ యొక్క BRICS లోగోను ఆవిష్కరించి మరియు BRICS వెబ్సైటు ను ప్రారంభించిన విదేశాంగ మంత్రి

మార్చ్ 22, 2016

2016 వ సంవత్సారినికి గాను BRICS అధ్యక్ష పదవిని రష్యన్ ఫెడరేషన్ నుండి భారత్ చేపట్టింది. ఈ సందర్భంగా న్యూ ఢిల్లీ లో ఈ రోజు జరిగిన ఓ సమరోహంలో గౌరవనీయురాలైన విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్, భారత్ BRICS అధ్యక్ష పదవి వహించే వ్యవధి లో వాడే BRICS లోగో ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవనీయురాలైన విదేశాంగ మంత్రి భారత్ యొక్క BRICS వెబ్సైటు ను కూడా ప్రారంభించారు.

BRICS-లోగో కొరకు జరిగిన పోటి లో దేశ వ్యాప్తంగా వచ్చిన 570 ఎంట్రిల నుండి ఎంపిక కాబడ్డ ఎంట్రీ ను పంపిన విజేతకు గౌరవనీయురాలైన విదేశాంగ మంత్రి Rs 50,000 ల నగదు బహుమతిని అందచేసారు.

8 వ BRICS సదస్సు గోవా లో 15-16 అక్టోబర్, 2016 లలో జరుగుతుందని గౌరవనీయురాలైన విదేశాంగ మంత్రి ప్రకటించారు. భారత్ BRICS అధ్యక్ష పదవి వహించే ఈ సంవత్సరంలో, మంత్రి, ఉన్నతాధికారి, వర్కింగ్ గ్రూప్, టెక్నికల్ మరియు ట్రాక్-II స్థాయిలలో, దాదాపు 50 సమావేశాలు మరియు కార్యక్రమాలు జరగనున్నాయి.

సంస్థ నిర్మాణం, గతములో చేసిన వాగ్దానాల అమలు మరియు కొనసాగింపు మరియు ఏకీకరణ దృక్పథంలో నూతన పరిష్కారాలను అన్వేషించుట పై ప్రత్యేక దృష్టి తో, బాధ్యతాయుతమైన, అందరిని కలుపుకొన్న మరియు సామూహిక పరిష్కారాలను నిర్మించటమే మన BRICS అధ్యక్ష పదవి కాలం లోని కీలక ఉద్దేశం.

ప్రజల మధ్య ముఖాముఖీ, వాణిజ్యం, యువత మరియు ఆటలు మన BRICS అధ్యక్ష పదవి కాలం లో కీలక ప్రాధాన్య రంగాలు. భారత అధ్యక్ష పదవి కాలం లో BRICS అండర్-17 ఫుట్ బాల్ టోర్నమెంట్, BRICS ఫిలిం ఫెస్టివల్, BRICS ఫ్రెండ్షిప్ సిటీస్ కన్క్లేవ్, BRICS వెల్నెస్ ఫోరం, BRICS ట్రేడ్ ఫెయిర్, BRICS యూత్ సమ్మిట్, BRICS థింక్-ట్యాంక్ ఫోరం, BRICS అకాడమిక్ కౌన్సిల్ వగైరా నిర్వహించబడతాయి. భారత అధ్యక్ష పదవి కాలం లో జరగనున్న అనేక BRICS కార్యక్రమాలలో అన్ని రాజ్యల నుండి ప్రజలు పాల్గొనేందుకు ప్రోత్సాహం ఇస్తారు. దేశము లోని వివిధ రాజ్యాలలో BRICS కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

ఈ కార్యక్రమములో పాత్రికేయులు, వాణిజ్య మరియు కామర్స్ చాంబర్స్ ప్రతినిధులు మరియు భారత్ లో వున్నా BRICS దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యూ ఢిల్లీ
మార్చ్ 22, 2016